
# మీడియా సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్



మీడియా సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి టౌన్, మార్చి 23, ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీలను శనివారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికి అప్పుడు మీడియా సెంటర్ ద్వార ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు అందించడం జరుగుతుందన్నారు. మెదక్, కామారెడ్డి జిల్లాల ఎంసిఎంసి నోడల్ అధికారులతో కలిసి ఎప్పటికిఅప్పుడు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటి, సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కోరారు. ఎన్నికల సంఘం అదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసిఎంసి) ఏర్పాటు ద్వార చెల్లింపు వార్తలను గుర్తించడం, పత్రికల్లో ప్రచురించిన రాజకీయ ప్రకటనలు అభ్యర్థి ఎన్నికల వ్యయంలో నమోదు చేయడం జరగుతుందన్నారు. శాటిలైట్ చానల్‌లు, కేబుల్ ఎట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, ఈ పేపర్‌లో ప్రకటనలు, బల్క్ ఎస్ఎంఎస్‌లు, వాయిస్ మెసేజ్‌లు ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా రాజకీయ ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మానరతమే విడుదల చేయాల్సి ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించి సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలపై ప్రత్యేక దృష్టి సారించి చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి, జిల్లా పౌర సంబంధాల అధికారి జి ఏడుకొండలు, ఎఓ పరమేష్ తదితర అధికారులు ఉన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# విద్యుదాఘాతంతో ఇంట్లో చెలరేగిన మంటలు

**హుస్నాబాద్, మార్చి24, ప్రభాతవార్త**
విద్యుత్‌ఘాతంలో ఇంట్లో మంటలు చెలరేగిన సంఘటన హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే హుస్నాబాద్ పట్టణంలోని యూకోబ్యాంక్ వెనక సందిలోని ఒక ఇంట్లో మధ్యాహ్యం మంటలు చెలరేగి ఇంట్లోని వస్తువులు కాలి బూడిదైపోయాయి. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. ఇంట్లో ఉన్నవారు హుస్నాబాద్ పట్టణంలోనే ఒక హోటల్ నిర్వహిస్తారని హోటల్ పనులకు వారు వెళ్లగా మధ్యాహ్నం విద్యుత్ బోర్డు నుండి షాట్ సర్క్యూట్ అయి ఇంట్లో మంటలు రేగి వస్తువులు కాలినట్లు స్థానికులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో ఘటనా స్థలానికి వేళ్లే సందర్భంలో ఆ వీధిలోకి వాహణం వెల్లేందుకు స్థలం లేకపోవడంతో సిబ్బంది వాహనం దిగి పరుగులు తీస్తూ వేళ్లి పక్కనే ఉన్న ఇండ్లలో నీటితో మంటలు ఆర్పారు.

# ఎన్నికల నియమావళి ముగియగానే నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం

**-నిర్వాసితులకు నష్టం జరగకుండా చూసుకోవడం నా బాధ్యత...**
**-రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...**


నిర్వాసితులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, మార్చి23, ప్రభాతవార్త**
పార్లమెంట్ ఎన్నికల నియమావళి ముగిసిన వెంటనే గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితుల దీర్ఘకాలిక సమస్యలన్ని పరిష్కరిస్తామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం గౌరవెల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులు హుస్నాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసారు. ఈ సందర్భంగా వారి ప్రధాన సమస్యలైన భూనిర్వాసితులైన వివాహిత మహిళలు, యువతులకు అందాల్సిన పరిహారం అందలేదని వివరించారు. ఈ విషయాలపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ప్రాంత నిర్వాసిత సమస్యలన్ని తన దృష్టితో పాటు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిలో ఉన్నాయని, సమస్యలపై తమకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు. నిర్వాసితులకు రావాల్సిన పరిహారంతో పాటు స్పెషల్ ప్యాకేజీలు, డబల్‌బెడ్‌రూం ఇండ్లు, వివాహిత యువతులకు అందాల్సిన నష్ట పరిహారం విషయంపై ఎన్నికల నియమావళి ముగిసాక తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. నిర్వాసితులకు నష్టం జరగకుండా చూసుకుంటానని, న్యాయం జరగని పక్షంలో నిర్వాసితులతో కలిసి తాను కూడా పోరాటం చేస్తానని ధైర్యం చెప్పారు. ఈ విషయంలో నిర్వాసితులు అధైర్యపడొద్దని వారందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవాలి

**-జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ క్రిష్ణమూర్తి**


ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ క్రిష్ణమూరి

**చిన్నశంకరంపేట, మార్చి 23, ప్రభాతవార్త:**
రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప ఆయుధం ఓటు అని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ క్రిష్ణమూర్తి అన్నారు. శనివారం మండల పరిధి ఖాజాపూర్‌లోని కావేరి ఐరన్ అండ్ స్టీల్ పరిశ్రమలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఓటు వేయడం మన బాధ్యత అని, దేశానికి మిరు వేసే ఒక్క ఓటైనా మార్పును తిసుకోస్తుందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లోంగకుండా, నిర్భయంగా ఓటును స్వేచ్ఛాయుత వాతావరణంలో వేయాలన్నారు. ఎన్నికల రోజు సెలవు ఇంట్లో ఉండెందుకు కాదని, బయటకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకునేందకని సూచించారు. స్వచ్ఛందంగా ఓటు వేసి మనందరం దేశం పట్ల ప్రేమ అభిమానం చాటుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అనంతరం పరిశ్రమ ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కావేరి పరిశ్రమ ఎగ్జ్యూటివ్ డైరెక్టర్ కుషాంగ్ గుప్తా, వైస్ ప్రెసిడెంట్ తేజేశ్వరరావు, నారాయణ గుప్తా, రంగు పరమేశ్వర్, రామక్రిష్ణ, అనిత్ దూభే, అరుణ్, అభినవ్ రాయ్, అశోక్ శర్మ, సతిష్, లోకేష్ శర్మ, కిషన్, వెంకటేష్, సుజిత్, నవీన్, దవ్‌లత్‌సింగ్, సంతోష్‌గౌడ్, స్వామిగౌడ్, ప్రదిప్, శ్రీనివాస్‌గౌడ్, కౌషల్ శర్మ పాల్గొన్నారు.

# మెదక్ ఎంపి సీటు డబ్బులకు అమ్ముకున్న బిఆర్ఎస్

**-భూ అక్రమార్కునికి సీటు కేటాయింపు**
**-పార్లమెంట్ స్థానం బిజెపి కైవసం తథ్యం**
**-మూడోసారి ప్రధాని నరేంద్రమోడియే**
**-బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్‌రావు**


సమావేశంలో మాట్లాడుతున్న మాధవనేని రఘునందన్‌రావు

**మర్కుక్, మార్చి 23 (ప్రభాతవార్త):**
బిఆర్ఎస్ పార్టీలో ఎంపి అభ్యర్థులుగా పోటీ చేసేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని, ఈ తరుణంలో మెదక్ ఎంపి సీటు భూ అక్రమార్కునికి డబ్బులకు అమ్ముకున్నారని బిజెపి మెదక్ ఎంపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు ఆరోపించారు. శనివారం మర్కుక్ బిజెపి మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి, మండల ఇన్‌చార్జి, మాజీ జెడ్‌పిటిసి సింగం సత్తయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం మెదక్ జిల్లాలో తెలంగాణ రాష్ట్రం కోసం కష్టపడ్డ స్థానికులకు ఎంపి టికెట్ కేటాయించకుండా డబ్బులకు అమ్ముకోవడం సిగ్గుచేటన్నారు. ఎంపి ఎన్నికల్లో బిజెపి 400లకు పైగా సీట్లు సాధించడంతో పాటు మూడోసారి నరేంద్రమోడి ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ తెలంగాణలో ఖతం అయ్యిందని, మొన్న కవిత, రేపు మరొకరు ఇలా తప్పుచేసిన వారికి శిక్ష తప్పదని పేర్కొన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ప్రధాని మోడి అయోధ్య రామ మందిరాన్ని నిర్మించి ఇంటింటికి శ్రీరాముని అక్షింతలు ఏవిధంగా చేరాయో అభివృద్ధి సంక్షేమ పథకాలు కూడా ప్రతి ఇంటికి చేరుతాయని పేర్కొన్నారు. బూత్ కమిటీ అధ్యక్షులు క్షేత్ర స్థాయిలో బాగా కష్టపడి బిజెపి విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు యెల్లు రాంరెడ్డి, స్థానిక ఎంపిటిసి చైతన్య శంకర్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు రమేష్‌గుప్త, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్‌సింగ్, మండల ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ స్వరూప మల్లేశం, జగదేవ్‌పూర్ మండల అధ్యక్షుడు ఐలయ్య, నాయకులు గర్నెపల్లి కృష్ణమూర్తి, కందుల బాలరాజు, రాచకొండ యాదగిరి, పత్తి మహేష్, డాక్టర్ సత్యనారాయణ, రమేష్, రవి, అంజిరెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**-పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి**
**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు**


మంత్రి కొండా సురేఖను శాలువాతో సన్మానిస్తున్న కాంనరగెస్ నాయకులు

**గుమ్మడిదల, మార్చి23 ప్రభాతవార్త:**
రాష్ట్ర దేవాదాయ, న్యాయ శాఖ మంత్రి కొండా సురేఖను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు ఆధ్వర్యంలో ఆమె నివాసంలో మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గం అనేక రకాల పరిశ్రమలకు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలం అని, పారిశ్రామికంగా ఎంత అభివృద్ధి చెందింతో కాలుష్యం కూడా అంతే విధంగా విస్తరిస్తుందన్నారు. ఇక్కడి కాలుష్యంతో రాబోయే తరానికి పెనుముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, కాలుష్యం అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టే విధంగా ప్రణాళిక రూపొందించి రాబోయే తరాన్ని ముప్పు నుండి కాపాడాలని కోరారు. ఈ కార్యనరకమంలో మండల సీనియర్ నాయకులు మద్ది ప్రతాప్‌రెడ్డి, దోమలు ఎంపీటీసీ గోవర్ధన్‌గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మహిపాల్‌రెడ్డి, కాంనరగెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## నాలుగు కిలలో గంజాయి స్వాధీనం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ మధు

**సిద్దిపేట అర్బన్, మార్చి 23, ప్రభాతవార్త :**
సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని బట్టిరామునిపల్లి బస్టాండు చౌరస్తాలో సుమారు లక్ష రూపాయాల విలువ చేసే నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ మధు తెలిపారు. శనివారం అయన త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్, ఎస్ఐ విజయభాస్కర్‌లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. నమ్మదగిన సమాచారం మేరకు కొండపాక మండలం సిరిసినగండ్ల నుంచి సుక్కసారి భానుప్రసాద్(21) సిరిసినగండ్ల, బోయిని నరేష్(22) గజ్వేల్ మండలం అహ్మదీపూర్, అర్కల శేఖర్(21) అహ్మదీపూర్‌లకు చెందిన వారు గంజాయి తీసుకొని వస్తున్నారన్న సమాచారంతో బట్టిమాన్నపల్లి బస్టాండు వద్ద ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి గంజాయితో పాటు మూడు సెల్‌ఫోన్స్, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముగ్గురు నిందితులపై గతంలో మోటార్ సైకిళ్ల దొంగతనాలతో పాటు గంజాయి విక్రయంపై కేసులు ఉన్నాయని తెలిపారు. గంజాయి సరఫరాలో మరో ఇద్దరు నిందితులు ఉన్నారని వారు పరారీలో ఉన్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి విక్రయించి భవిష్యత్తును అంధకారం చేసుకొవద్దన్నారు. సీఐ విద్యాసాగర్ అధ్వర్యంలో చాకచక్యంగా వ్యవహరించి గంజాయి ముఠాను పట్టుకున్న ఎస్ఐ విజయభాస్కర్, ఐడి పార్టీ అఫ్జల్, మంత్రి శ్రీనివాసులను ఏసీపీ అభినందించారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది చాలా కీలకం


మీడియా సెంటర్‌ను ప్రారంభిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది చాలా కీలకమైందని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నుంచి సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం ఏఆర్ఓ, ఆర్డీఓ సదానందం, స్వీప్ నోడల్ అధికారి, డిఆర్డీఓ జగదేవ్‌ల అధ్వర్యంలో 5కే రన్ కార్యక్రమం నిర్వహించారు. 5కే రన్ కార్యక్రమాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

**మీడియా సెంటర్‌ను ప్రారంభించిన : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్**

**-లోక్ సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి**
**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మను చౌదరి**

లోక్ సభ ఎన్నికల్లో భాగంగా కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మీడియా సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్, 1950 డిస్ట్రిక్ట్ కాంటాక్ట్ సెంటర్‌ను పరిశీలించారు. లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన వివరాలను మీడియా సెంటర్ ద్వారా మీడియాకు అందించాలన్నారు. 1950 డిస్టిక్ కాంటాక్ట్ సెంటర్ ద్వారా ఎన్నికల సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించాలన్నారు. సీ విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిశీలించి ముగించేలా సంబంధిత ఎన్నికల అధికారులకు సమాచారం అందించాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే రాజకీయ సంబంధం అంశాలను ప్రత్యేకంగా పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డిపిఆర్ఓ రవికుమార్, కలెక్టరేట్ ఎవో రహమాన్, ఎలక్షన్ సూపరింటెండెంట్ మధుసూదన్, సమాచార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 27న కొల్చారంలో సీత రామాంజనేయ రైస్‌మిల్లు వేలం

**-తహసీల్దార్ గఫార్ మియా**


కొల్చారంలోని సీత రామాంజనేయ రైస్‌మిల్లు

**కొల్చారం, మార్చి23 ప్రభాతవార్త:**
ఈ నెల 27న పైడి శ్రీధర్‌గుప్త నుండి జప్తు చేసిన సీత రామాంజనేయ రైస్‌మిల్లును వేలం వేస్తున్నట్లు కొల్చారం తహశీల్దార్ గఫార్ మియా తెలిపారు. శనివారం ఆయన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 27న కొల్చారం గ్రామంలోని రైతువేదికలో వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు 20 లక్షల రూపాయల డీడీని తహశీల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు. 20 లక్షల రూపాయల డీడీ కట్టిన వారు వేలంపాటలో పాల్గొనడానికి అర్హులని తహశీల్దార్ గఫార్ మియా తెలిపారు.

## ఆధారాలు లేని నగదు స్వాధీనం


వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

**మనూర్, మార్చి 23, ప్రభాతవార్త:**
మండలంలోని శెల్గిరా చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి ఆదారాలు లేకుండా తరలిస్తున్న నగదు (8లక్షల 35వేలు)ను మనూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎసై అంబరియా మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకుండా 50వేలకు మించి నగదును తరలించవద్దన్నారు. వాహనాల తనిఖీ చేస్తుండగా టిఎస్ 17జె 3736, టిఎస్ 15 ఈపి 3540, టిఎస్ 15 ఈటి 9758 వాహనాలపై తరలిస్తున్న 8లక్షల 30వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

# అధికారులు, సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వహించాలి

**-చట్టాన్ని చేతిలోకి తీసుకొనే వారిపై కఠినంగా వ్యవహరించాలి**
**-క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించాలి**
**-ప్రశాంతవంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయాలి**
**-విధి నిర్వహణలో అలసత్వం వహించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం : ఐజీ ఏ.వీ.రంగనాథ్**



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఐజీ ఏ.వీ.రంగనాథ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
లోక్ సభ ఎన్నికల్లో భాగంగా అధికారులు, సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఐజీ ఏ.వీ.రంగనాథ్ అదేశించారు. సీపీ కార్యాలయంలో శనివారం లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు, సిబ్బంది సమిష్టగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతి రోజు అకస్మాత్తుగా వాహనాల తనిఖీలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలన్నారు. శాంతిభద్రతలకు పెద్దపీట వేయాలన్నారు. ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాలన్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొనే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సమూలంగా నిర్మూలించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రజలు ప్రశాంతవంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి కేసులో నిజం గెలవాలి బాధితులకు న్యాయం జరగాలన్నారు. సమావేశంలో సీపీ డా॥అనురాధ, అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, డీసీపీలు, ఏసీపీలు రామచంద్రారవు, సుభాష్‌చంద్ర బోస్, మధు, సతీష్, పురుషోత్తంరెడ్డి, శ్రీనివాస్, రవీందర్, సుమన్‌కుమార్, కిరణ్, గురుస్వామి, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 25, 26 తేదీల్లో...గీతాభవన్ వార్షికోత్సవం



గీతాభవన్‌లోని దృశ్యం

**రామాయంపేట, మార్చి 23, ప్రభాతవార్త ః**
మూడు దశాబ్దాల క్రితం రామాయంపేట పట్టణంలో నిర్మితమైన గీతాభవన్‌లో వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా జరగనున్నాయి. ఈనెల 25, 26 తేదీల్లో నగర సంకీర్తన, గీతాయజ్ఞం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. పట్టణంలోని సీతయ్య గుడి సమీపంలో ఏర్పాటైన ఈ ఆలయంలో భక్తులు ప్రతి నిత్యం పారాయణం చేస్తారు. కాగా వార్షికోత్సవ సందర్భంగా ఉత్సవ వేడుకల్లో పాల్గొన్నాలని సంస్థ ప్రతినిధులు తొడుపునూరి చంద్రమౌళి, కూర అంజయ్య, బల్ల రాజయ్యలు కోరారు. రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో శతావధాని దోర్భల ప్రభాకర్‌శర్మ, రామకోటి జపా లిఖిత ప్రచారకులు శ్రీశ్రీశ్రీ కృష్ణనంద స్వామి తదితరులు పాల్గొంటారు.

## కేసీఆర్ కాలనీ సమస్యలు పట్టించుకోని పాలకులు



చందాలు సేకరించి మట్టిరోడ్డు వేసుకున్న కేసీఆర్ కాలనీ వాసులు

**రామాయంపేట, మార్చి 23, ప్రభాతవార్త ః**
రామాయంపేట పట్టణానికి ఆనుకుని ఉన్న డబుల్‌బెడ్‌రూమ్ కేసీఆర్ కాలనీలో ఎలకొన్న సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమవుతున్నారు. ఇక్కడి సమస్యల గురించి ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా లాభం లేకపోవడంతో సాయంగా ఆ కాలనీ వాసులు రంగంలోకి దిగి రోడ్డు సౌకర్యం కల్పించుకున్నారు. వివరాల్లోకి వెళితే రామాయంపేట పట్టణంలో నుండి కేసీఆర్ కాలనీకి రోడ్డు సక్రమంగా లేక ప్రతిరోజు ఆ కాలనీ వాసులు ఎన్నో తిప్పలు పడుతున్నారు. దీంతక్ష విధిలేక కాలనీవాసులే స్వయంగా చందాలు పోగుచేసి స్వచ్ఛందంగా మట్టి రోడ్డును వేసుకున్నారు. గత కొంతకాలంగా రోడ్డు సక్రమంగా లేక కాలనీవుసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నిసార్లు విన్నవించిన అధికారుల్లో చలనం లేకపోవడంతో చేసేదేమి లేక కాలనీవాసులే తమ కాలనీకి మట్టి రోడ్డుని వేసుకున్నారు. రోడ్డు సక్రమంగా లేకపోవడంతో కాలనీ వాసులు ప్రమాదాలకు గురవుతున్నారు.

## పెళ్లి కూతురికి వంట సామాగ్రి పంపిణీ

**రామాయంపేట, మార్చి 23, ప్రభాతవార్త ః**
రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గొల్పర్తి గ్రామానికి చెందిన కాసాని యువసేన నాయకుడు దీపక్ చెల్లెలు దీప్తి వివాహం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ మెదక్ జిల్లా అధ్యక్షులు పుట్టి రాజు శనివారం నాడు వంట సామాగ్రిని అందజేశారు. వివాహం సందర్భంగా తన తండ్రిగారి పేర ఏర్పాటు చేసినటువంటి పిఎన్ఆర్ ట్రస్ట్ ద్వారా పెళ్లి కూతురికి బడి బాసన్ అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ యువత విభాగ నాయకులు మాట్లాడుతూ పేద ముదిరాజులకు ఎప్పుడు ఏ అవసరం ఉన్న జిల్లా అధ్యక్షులు వారి వెంట ఉండి వారికి సహాయ సహకారాలు అందిచడం ఎంతో గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు పుట్టి రాజు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఎక్కడ ముదిరాజులకు ఏ సమస్య ఉన్న అక్కడికి వెళ్లి తీర్చడం జరుగుతుందన్నారు. నాన్నగారి పేరుమీద, ఆయన జ్ఞానకార్థం పేదలకు సహాయం చేయడం జరుగుతుందని, ఆయన ఆశయాలకు అనుగుణంగా పంపిస్తామన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, యువజన నాయకులు కాసాని వీరేశ్ అడుగుజాడల్లో నడుస్తూ ఇంకా ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## రామాయంపేట బిజెపి పట్టణ అధ్యక్షుడిగా భానుచందర్



భానుచందర్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 23, ప్రభాతవార్త ః**
రామాయంపేట పట్టణ భారతీయ జనతా పార్టీ (బిజెపి) అధ్యక్షుడుగా మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు, కోమటిపల్లికి చెందిన దమ్మయ్యగారి భానుచందర్ నియామకమయ్యారు. ఈమేరకు శనివారం నాడు మెదక్ జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారని భానుచందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పట్టణ అధ్యక్షులుగా తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని బాధ్యతగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. పార్టీ గురించి ఎల్లవేళలా పనిచేస్తానని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో రామాయంపేటలో బిజెపి సత్తాచాటుతామని అన్నారు. బిజెపి పార్టీ ఎంపి అభ్యర్థిని గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిమ్మనమైన శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు తీగల శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు మంగళి ముత్తయ్య, నక్క సిద్దరాములు, వెలుముల సిద్దరాములు, వెల్ముల రమేష్, అసెంబ్లీ కన్వీనర్ మధు, మండల అధ్యక్షుడు దయానందరెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడు సతీష్, ఉపాధ్యక్షుడు ప్రశాంత్‌గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, నరేందర్, ఎల్లంగౌడ్, కన్నయ్య, నాగరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంట్‌లో గులాబీ జెండా ఎగరేస్తాం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, మార్చి 23 (ప్రభాతవార్త):** మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా గులాబీ జెండా ఎగురవేసి తీరుతామని గజ్వేల్ మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం బిఆర్ఎస్ నాయకులు ఊడెం కృష్ణారెడ్డి, నర్సింగరావు, అత్తెల్లి శ్రీనివాస్‌లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రఘునందన్‌రావు స్థానికత మీద చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. రఘునందన్‌రావు బిఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎంపిలను, మాజీ ఎమ్మెల్యేలను, నాయకులను ఎందుకు తీసుకొని బిజెపి పార్టీ ఎంపి అభ్యర్థులుగా ప్రకటించిందో సమాధానం చెప్పాలన్నారు. మెదక్ జిల్లాలో ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్, స్వామి, ఉమర్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

# నన్ను విమర్శించే నైతిక హక్కు నర్సారెడ్డికి లేదు

-అడుక్కునే చరిత్ర నాది కాదు
-గెలిచినా, ఓడినా ప్రజల మధ్యనే
-మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, మార్చి 23 (ప్రభాతవార్త):**
జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చేసిన అక్రమాల చిట్టాను పార్లమెంట్ ఎన్నికల ముందే బయట పెడతానని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని స్థానిక కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో నర్సారెడ్డి ఏనాడూ స్పష్టంగా పనిచేయలేదని, నాతో నర్సారెడ్డికి పోటా అని విమర్శించారు. 2018లో కెసిఆర్‌కు ద్రోహం చేసి మళ్లీ అమ్ముడుపోయి, ఎవరు ఎన్ని డబ్బులు ఇచ్చారో నాకు తెలుసన్నారు. 2018 నుండి సుమారు 4 గంటల సంవత్సరాల వరకు కాంగ్రెస్ పార్టీని ఎక్కడ వదిలిపెట్టావని, అప్పుడు నీ అడ్రస్ ఎక్కడ ఉందన్నారు. ఎవరిని పడితే వారిని విమర్శిస్తే ఊరుకునేదిలేదని, కాంగ్రెస్ పార్టీలో గతంలో ఉన్న కార్యకర్తలను గుర్తించాలన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌లను డబ్బులు ఇస్తేనే ఎన్నుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన నాయిని యాదగిరికి, నరేందర్‌రెడ్డిలకు పదవులు ఎందుకు ఇవ్వలేదన్నారు. వంద రోజుల్లోనే వందల కోట్ల రూపాయలు సంపాదించావని, అధికార పార్టీ ఉందని అహంకారంతో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టిస్తున్నావని, పద్ధతి మానుకోవాలని హెచ్చరించారు.

**కాంగ్రెస్ పార్టీలోకి వస్తే నర్సారెడ్డి వద్ద పది మంది కార్యకర్తలు ఉండరు**
నేను కాంగ్రెస్ పార్టీలోకి వస్తే నర్సారెడ్డి వద్ద పది మంది కార్యకర్తలు ఉండరని, కాంగ్రెస్ పార్టీలోకి తనను వద్దనడానికి నర్సారెడ్డి ఎవరు అన్నారు. పార్టీలోకి రావాలనుకుంటే వస్తాను? లేకుంటే ఊకుంటాను? సిఎం కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తానని, ఇతర పార్టీలకు పోనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు తలకొక్కుల దుర్గాప్రసాద్, నవాజ్‌మీరా, స్వామిచారి, మన్నె వెంకట్, నాగరాజు తదితరులు ఉన్నారు.

# నేర్చుకోవడమనేది నిరంతర ప్రక్రియ



గీతంలో శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

**పటాన్‌చెరు,మార్చి 23,ప్రభాతవార్త:**
నేర్చుకోవడమనేది నిరంతర ప్రక్రియ అని, బోధనా నైపుణ్యాలను పెంపొందించడానికి, విద్యా నాణ్య మెరుగుపర్చడానికి అధ్యాపకులకు నిరంతర శిక్షణ అవసరమని వక్తలు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (జీఎస్‌పీ), ఆధ్వర్యంలో శిక్షకులకు శిక్షణ పేరిట శనివారం ఒకరోజు అధ్యానిక నికాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యాపకులను వర్తమాన అవసరాలకు అనుగుణంగా తిర్చిదిద్దడానికి, వారి నైపుణ్యాలు, జ్ఞానాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సెల్లా వ్యవస్థాపకుడు డైరెక్టర్ గతంలో డాక్టర్ రెడ్డీస్‌లో శిక్షకుడిగా పనిచేసిన బెదద్యుతి చక్రవర్తి ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఈఎఫ్‌డీపీలో పాల్గొన్న వారికి ప్రాజెక్టు-ఆధారిత అభ్యాసం, పరిశోధన-నమ్మగ బోధన, విద్యార్థి-కేంద్రీకృదు అభ్యాసాలను చక్రవర్తి పరిచయం చేశారు. సాంకేతికత-ఆధారిత అభ్యాస పద్దతులను నేర్చుకోవడంలో సహాయ పడటానికి విద్యార్థుల పురోగతి, అభ్యాసానికి సంబంధించిన నిర్మాణాత్మక, సంగ్రహన అంచనాలను అభివృద్ధి చేయడానికి ఈ శిక్షణ సహాయపడుతుందన్నారు. తొలుత, ఈ కార్యక్రమాన్ని ఎస్పీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి శివకుమార్ ప్రారంభించి, అతిథిని జ్ఞాపికతో సత్కరించారు. ఆ తరువాత ఎఫ్‌డీపీ వినూత్నంగా డిజిటల్ విధానంలో ప్రారంభించారు. మారుతున్న అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికలు, బోధనా పద్ధతులు, మూల్యాంకన వ్యూహాలకు అనుగుణంగా పాఠ్యాంశాల బోధన ఉండాలని డాక్టర్ శివకుమార్ అభిప్రాయపడ్డారు. జంట నగరాల చుట్టు ప్రక్కల ఉన్న పలు ఫార్మసీ కళాశాలల నుంచి దాదాపు 40 మందికి పైగా అధ్యాపకులు ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో పాల్గొన్నారు. వారందరికి ముగింపు సదస్సులో ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. జీఎస్‌పీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బొప్పాదిత్యా ఛటర్జీ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయడంతో పాటు వందన సమర్పణ కూడ చేశారు.

**గీతమ్‌ను సందర్శించిన సాయి మేధా ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు**
హైదరబాద్ కోఠిలోని సాయి మేధా ఇన్‌స్టూట్‌కు చెందిన దాదాపు 800 మంది డిప్లొమా విద్యార్థులు శనివారం గీతం డిమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించడంతో పాటు గీతం ప్రవేశ పరిక్షను కూడ రాశారు. ఈ విద్యార్థులందరితో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ విఆర్ శాస్త్రి ముఖాముఖి నిర్వహించారు. గీతమ్‌లోని మౌళిక సదుపాయాలు, నిర్వహిస్తున్న కోర్సులు, ప్రయోగశాలలు, కేరిర్ గైడెన్స్ అవకాశాలు, వ్యవస్థాపకులుగా విద్యార్థులు ఎదగడానికి తోడ్పడే వెంచర్ డెవలప్‌మెంట్ కేంద్రం, విద్యార్థుల సంపూర్ణ పరిణితికి ఉపకరించే విద్యార్థి క్లబ్, హాస్టళ్ల వసతి రవాణా సదుపాయాలు వంటి వివరాలను ఆయన విద్యార్థులకు తెలియచేశారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. ఆ తరువాత గీతమ్‌లోని వివిధ ఇంజనీరింగ్ విభాగాధిపతులు ఆయా విభాగాల వారీగా ( ఈసీఈ, మెకానికల్,సివిల్, సీఎస్), విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. గీతమ్‌లోని వసతులను స్వయంగా వీక్షించేలా క్యాంపస్ టూర్‌ను ఏర్పాటు చేశారు. విజయవంతంగా ఈ కార్యక్రమం ముగిసింది.

## విద్యార్థి మృతిపై ప్రాధానోపాధ్యాయుడు, క్లాస్ టీచర్‌పై కూడ కేసు నమోదు చేయాలి

### ఎంఆర్‌పిఎస్ డిమాండ్

**నవాబుపేట, మార్చి 23, ప్రభాత వార్త** ముక్కు పచలారని విద్యార్థి కార్తీక్ మృతికి కారణమైన ప్రధానోపాధ్యాయుడు, క్లాస్ టీచర్‌పై కూడా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ తరపున శనివారం మోమిన్‌పేట సిఐ ఆంజనేయులుకు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆర్కతల విద్యార్థి ఉపాధ్యాయులు బయటకు పంపించడంతో శుక్రవా రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విధితమే. ఈ నేప థ్యంలో పాఠశాల నిర్వహణలో బాధ్యత వహిస్తున్న ప్రధానో పాధ్యా యుడు, అటెండెన్స్ వేసిన క్లాస్ టీచర్ కూడ బాధ్యులేనని ఇద్దరిపై కూ డా కేసు నమోదు చేయాలని కోరారు. ప్రభుత్వం కార్తీక్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, మరో విద్యార్థి వేణుకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎంఎస్‌పి జిల్లా నాయకులు రవికుమార్ ఎంపిఆర్‌పి ఎస్ సీనియర్ నాయకుడు కృష్ణ బద్రి నర్సింహా జనార్ధన్ మోమిన్‌పేట నాయకులు అనం తయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా విద్య, సాధికారిత మరింత విస్తరించాలి

**మొయినాబాద్, మార్చి 23 ప్రభాతవార్త:** మహిళా విద్య, సాధికారిత మరింత విస్తరించాలని, సమానమైన సమాజాన్ని సృష్టించడానికి అది ఉపయోగపడాలని ప్రఖ్యాత వ్యాఖ్యాత, నిష్ణాత కళాకారిణి దీపిక రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2024ను పురస్కరించు కుని శనివారం నాడు కెజి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాల జీలో ఉమెన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి దీపిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన 'మహి ళలు పెట్టుబడి పెట్టండి పురోగతిని వేగవంతం చేయండి' అనే ఇతివృ త్తంపై ఆమె స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. నృత్య ప్రపంచంలో ఒక మహిళగా తన ప్రయాణాన్ని ఎలా ప్రారంభించిందీ, ఎదుర్కొన్న సవాళ్లను, ఈ దారిలో నేర్చుకున్న పాఠాలను ఆమె వివరించారు. కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సత్యనారాయణ, అరిస్టాటిల్ పిజి కళాశా ల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.శ్రీనివాస్‌రెడ్డి, డైనమిక్ ఎంటర్‌ప్రెన్యూర్ జి.సౌజన్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డికి సన్మానం

**శంషాబాద్, మార్చి 23, ప్రభాత వార్త** సైబరాబాద్ పోలీస్ కమిష నరేట్ పరిధిలోని శంషాబాద్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల నియ మితులైన నరేందర్‌రెడ్డిని టిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం కలిసి సన్మానించారు. నరేందర్‌రెడ్డి ఇటీవల శంషాబాద్‌కు బదిలీ కాగా జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాచమల్ల సురేష్‌కుమార్ టిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు రాపోలు పెంటన్న (రాజ్‌కుమార్) లీగల్‌సెల్ నాయకుడు కోనమోల శ్రీనివాస్ పెదిరిపాటి మురళిగౌడ్ శాలువాతో సన్మానించి పూల బొకే అందజేశారు.

## చేవెళ్ల పార్లమెంట్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరేస్తాం

### జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ తన్వి రాజుముదిరాజ్

**శంషాబాద్, మార్చి 23, ప్రభాత వార్త** రాబోయే పార్లమెంట్ సార్వ త్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంపై టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేస్తామని రంగారెడ్డి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నేరటి తన్వి రాజుముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడూ టిఆర్ఎస్ పార్టీ బలమైన శక్తిగా ఎదిగిందని అన్నారు. మాజీ సిఎం కేసిఆర్ హయాంలో జరిగిన అభివృ ద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా జిల్లా ఎంతో అభివృద్ధి సాధిం చిందని అనా న్నరు. పార్లమెంట్ నియో జకవర్గం పరిధిలోని రాజేంద్రనగర్ చేవెళ్ల శేరిలింగంపల్లి మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని గత శాసన సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సా ధించా రని తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రజలు టిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టబోతు న్నారని జోశ్యం చెప్పారు.చేవెళ్ల నియోజకవర్గం ఓటర్లు గతంలో రెండు సార్లు టిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్తిని గెలిపించారని ఈ సారికూడా కారు గుర్తుకు ఓటేసి టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన జిల్లా పరి షత్ మాజీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఎమ్మెల్యేలు ప్రకాష్‌గౌడ్ అరికేపూ డి గాంధీ కాలేయాదయ్య నేతృత్వంలో నాయకులు కార్యకర్తలు సమిష్టగా కృషి చేయాలని ఆమె కోరారు.

## రంజిత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు

**మొయినాబాద్, మార్చి 23 ప్రభాతవార్త:** చేవెళ్ల మాజీ ఎంపి రంజి త్‌రెడ్డిని తోల్కట్ట మాజీ సర్పంచ్ కనకమామిడి శ్రీనివాస్, పలువురు కాంగ్రెస్ నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.చేవెళ్ల గడ్డపై పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు. రంజిత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీ కార్యకర్తల్లో కొత్త జోష్ వచ్చిందని అన్నారు. అహర్నిశలు ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు.మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ తాలూకా ప్రధాన కార్యదర్శిగా ఫిరోజ్

**ఆమనగల్లు, మార్చి23, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గ తాలూకా ఎన్ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శిగా ఎండి ఫిరోజ్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ ఫిరోజ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమనగల్లు పట్టణా నికి చెందిన ఫిరోజ్ గత కొంతకాలంగా ఎన్ఎస్‌యుఐ మండలశాఖలో చురుకుగా పాల్గొంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర అధ్య క్షుడు తాలూకా కమిటీలో చోటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసంధర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు వెలికితీసి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఎన్ఎస్‌యుఐ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తానన్నారు. తన ఎంపికకు సహకరించిన ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్‌రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పున్నదినేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, అభిజిత్‌లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## చిన్నతనం నుండే సంస్కృతి సంప్రదాయాలను నేర్పించాలి

### ప్రముఖ యోగా గురువు రమేశ్‌గురూజీ

**ఆమనగల్లు, మార్చి23, ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుండే ప్రతిఒక్కరికీ సంస్కృతి సంప్రదాయాల విలువలు తెలియజేయాలని ప్రముఖ యోగా గురువు రమేశ్‌గురూజీ అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందుకు కృషి చేయాలని ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం పాఠశాల నిర్వహకులు పాదపూజ నిర్వహించారు. పట్టణంలోని వాసవి కన్య కపరమేశ్వరి ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, సుదర్శన్, రవిందర్‌గుప్తలు ముఖ్యఅతిథులుగా హాజరైనారు. శృతిలయ కల్చరల్ నృత్య అకాడమీ ఆధ్వర్యంలో చిన్నారులు నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో దార్ల చిత్తరంజ న్‌దాస్, శంకర్, రామాచారి, నవీన్, ప్రిన్సిపాల్ విఠల్, ప్రేమ్‌లాల్, అబ్దుల్, శ్వేతా, నర్సింహ్మా, శాస్విని, స్వరూప, లక్ష్మి, సునీత, కళావతి, రాజేశ్వరి, అనురా ధ, రమ్య, బాబు, అన్నపూర్ణ, అంజలి, రాజేశ్వరి, మేఘన, పద్మ, చంద్రకళ తదితరులు ఉన్నారు.

## మానవహక్కుల నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు నియామకపత్రాలు అందజేత

**షాద్‌నగర్, మార్చి 23, (ప్రభాతవార్త) :** జాతీయ మానవ హక్కుల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మహేష్, ఎం.లక్ష్మీనారాయణ రాజు నియమితులయ్యా రు. ఈ మేరకు శనివారం జాతీయ అధ్యక్షుడు డా.మెహతాబ్‌రాయ్ నియామక ఉత్తర్వులు జారీ చేయగా జాతీయ, రాష్ట్ర నాయకులు డా.సుక్కాడానియల్, వేణు మాదవ్, డా. వెంకన్న బాబుల చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకు న్నారు. ఈ సందర్భ వారు మాట్లాడుతూ... హక్కులను పరిరక్షించి భావితరాలకు అందించాలన్నారు. అనంతరం నూతన సభ్యులు అభినందించారు.

## అమరవీరుల ఆశయాలు యువతకు స్ఫూర్తి

**యాచారం మార్చి23,ప్రభాతవార్త :** భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ యాచారం కమిటీ ఆధ్వర్యంలో యాచారం మండల కేంద్రంలో అమరవీరుల చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లంపల్లి జంగయ్య,ఎస్ఎఫ్ఐ యాచారం మండల అధ్యక్షుడు కంబాలపల్లి విప్లవ్ కుమార్ మాట్లాడుతూ....షహీద్ భగత్‌సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల పేరు వింటే చాలు యావత్ భారతీయుల రక్తం గర్వతో ఉప్పొంగుతుందని ఆయన ఆశయాలు,ఆలోచనలు, ప్రశ్నించే తత్వం ఆవేశం యువతకు స్ఫూర్తినీ ఉత్తేజాన్ని కలిగిస్తుందని కొనియాడారు.ఈ కార్యక్ర మంలో ప్రజాసంఘాల నాయకులు అంజయ్య, బ్రహ్మయ్య,వినోద్ కుమార్, శ్రీమన్నారాయణ,డివైఎఫ్ఐ నాయకులు భగత్, ఉపేందర్, వంశీ, భూ షణ్, అభిలాష్, వంశీ,విద్యార్థి యువజన సంఘం నాయకులు ,తదితరు లు పాల్గొన్నారు.

### ఆత్మనిర్భరత సాధించడానికి ఉపయోగం

శామీర్‌పేట మార్చి23,ప్రభాతవార్త : సిరంజీల తయారీలో అగ్రగామి సంస్థలో ఒకటైన హిందుస్థాన్ సిరంజిస్ అండ్ మెడికల్ డివైజెస్ (హెచ్ ఎండి) అత్యంత వినూత్నమైన మొట్టమొదటిసారిగా సురక్షిత సూదితో కూడి డిస్పోజెక్ట్ సింగిల్ యూజ్ సిరంజీలను నగరంలో విడుదల చేసింది.వైద్య పరికరాల తయారీలో గ్లోబల్ పవర్ హౌస్‌గా రూపొందేందుకు ఆత్మనిర్భరత సాధించడానికి ఇది ఉపయోగపడుతుందని వెల్లడించింది.

## తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులను పరిశీలించిన అనంతరం మాట్లాడుతున్న ఆర్డీవో రమాదేవి

**నిజాంపేట, మార్చి 23, ప్రభాతవార్త ః**
నిజాంపేట మండల కేంద్రంలోని శనివారం నాడు తహశీల్దార్ కార్యాలయంను ఆర్డీవో రమాదేవి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈమేరకు ఆమె కార్యాలయంలోని భూరికార్డులను, ధరిణి రిజిస్ట్రేషన్, ఎన్నికల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని పాటించాలని తెలిపారు. విద్యార్థులు పై చదువుల కోసం ధరఖాస్తు చేసుకునే ధరఖాస్తులను త్వరిగతిన పూర్తి చేయాలని తహశీల్దార్‌కు సూచించారు. అనంతరం నందిగామ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రహారి గోడ, తరగతి, రోడ్డు వెడల్పు కూల్చి వేయడం జరిగింది. ఇట్టి గోడ నిర్మాణ పనులను త్వరిగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్‌కుమార్, రమేష్, శ్వేత, శ్రీకాంత్, రవి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో సందర్శించిన డిఎస్పీ వెంకట్‌రెడ్డి

**నిజాంపేట, మార్చి 23, ప్రభాతవార్త ః**
నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌ను శనివారం తూప్రాన్ డిఎస్పీ వెంకట్‌రెడ్డి సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలను శాంతియుత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు, వ్యాపారస్థులు 50వేల పైబడి డబ్బులు తీసుకువెళ్తే సరైన ఆధారాలు చూపించాలన్నారు. పోలీస్‌లకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట సీఐ వెంకటేష్, స్థానిక ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తనను గెలిపిస్తే పరిశ్రమలు తెస్తా : వెంకట్రామిరెడ్డి




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి

**రామాయంపేట, మార్చి 23, ప్రభాతవార్త ః**
తాను స్థానికేతరుడినని వచ్చిన ఆరోపణలు వాస్తవం కాదని, మెదక్ పార్లమెంట్ పరిధిలోని పటాన్చెరువులో నివాసం ఉంటున్నానని, అమలు కాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైందని బీఆర్ఎస్ మెదక్ లోక్‌సభ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అన్నారు. శనివారం రాత్రి ఆయన రామాయంపేటలో జిల్లా అధ్యక్షుడు కంతారెడ్డి తిరుపతిరెడ్డితో కలిసి విలేఖర్లతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమన్నారు. తనకు ఉమ్మడి జిల్లాతో కలెక్టర్‌గా పని చేసిన సమయంలో అనుబంధం ఉందన్నారు. అందువల్ల తనను గెలిపిస్తే నిరుద్యోగ సమస్య పరిష్కారం దిశగా పరిశ్రమలు తెస్తా అని హామీ ఇచ్చారు. ఇకనైనా కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మొద్దని కోరారు.


## ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎలక్షన్‌రెడ్డిలపై వంటేరు ఫైర్

### -బిఆర్ఎస్‌లో ఉంటూ కాంగ్రెస్‌కు పనిచేస్తున్నారని ఆరోపణ

**గజ్వేల్, మార్చి 23 (ప్రభాతవార్త):**
ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డిలు బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకుతున్నారని, వారిపై పార్టీ క్రమశిక్షణ చర్యల కింద పార్టీ నుండి సస్పెండ్ చేయాలని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి బహిరంగంగా మాట్లాడారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేను ఆయన గెలుపు కోసం ఎంతో కృషి చేశానని, ఎంపి టికెట్ నాకు వస్తే పార్టీకి పని చేయమని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ ఇతర పార్టీల నాయకులతో ఫోటోలు దిగుతున్నారన్నారు.

**ట్రాన్స్ ఫార్మర్‌కు రూ.5వేల లంచం తీసుకున్న ఎలక్షన్‌రెడ్డి**
2001 నుండి 2009 వరకు డిసిసిబి చైర్మన్‌గా ఉన్న ఎలక్షన్‌రెడ్డి రైతుల కోసం 1100 ట్రాన్స్‌ఫార్మర్లు వస్తే ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్‌కు రూ.5వేల లంచం తీసుకున్న ఘనత ఎలక్షన్‌రెడ్డిది అన్నారు. డిసిసిబి చైర్మన్ హోదాలో ట్రాక్టర్లు వస్తే ఒక్కో ట్రాక్టర్‌కు రూ.10వేల కమీషన్ తీసుకున్నారని, స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుంచి దొంగచాటున ఎన్నో నిధులు కాజేశారని, 2009లో గజ్వేల్ ఎమ్మెల్యేగా నాకు టికెట్ ఇస్తే రూ.2 కోట్లు తీసుకొని ఇతర పార్టీకి పని చేశారన్నారు. ఎలక్షన్‌రెడ్డి, యాదవరెడ్డిలపై అధిష్టానం చర్యలు తీసుకోవాలని, ఇలాంటి వారు పార్టీలో ఉంటే బిఆర్ఎస్ పార్టీకి చెడ్డ పేరు వస్తుందన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ నేతలు తలకొక్కుల దుర్గాప్రసాద్, నవాజ్‌మీరా, స్వామిచారి, మన్నె వెంకట్, నాగరాజు తదితరులు ఉన్నారు.

## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడిగా ఐలయ్యయాదవ్



బిజెపి నూతన కమిటీకి నియామకపత్రం అందజేస్తున్న ఐలయ్యయాదవ్

**జగదేవ్‌పూర్, మార్చి 23 (ప్రభాతవార్త):**
జగదేవ్‌పూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా దాసరి ఐలయ్య యాదవ్‌ను నియమించగా శనివారం స్థానిక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. బిజెపి మండల ఉపాధ్యక్షులుగా నమిలె శ్రీనివాస్, నర్ర నర్సింలు, కొమురోజు హరికృష్ణ, తీగుళ్ల యాదగిరి, కొంతం సుధాకర్, ప్రధాన కార్యదర్శులుగా అజిత్‌కుమార్‌రెడ్డి, కందుల బాలరాజు, కార్యదర్శులుగా తలారి సత్యనారాయణ, కొట్టాల మల్లేశం, కస్తూరి దేవేందర్‌రెడ్డి, కందుకూరి కరుణాకర్, బత్తుల వెంకటేష్, కోశాధికారిగా వట్టెల కిషన్, యువ మోర్చా అధ్యక్షులుగా నర్ర రాజ్‌కుమార్, మహిళా మోర్చా మంజె నర్సమ్మ, కిసాన్ మోర్చా బీడ పర్వతాలు, ఎస్సీ మోర్చా గండం బాలాజీ, గిరిజన మోర్చా ప్రభాకర్, మైనార్టీ మోర్చా ఎండి.ఉమర్, బిసి మోర్చా బీమరి గణేష్, సోషల్ మీడియా కన్వీనర్‌గా వట్టెల శ్రీకాంత్, నర్ర రాజులను ఏకగ్రీవంగా ఎన్నకున్నారు. కార్యవర్గ సభ్యులుగా గర్నెపల్లి తిరుపతి, ఉపేందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వేణుగోపాల్, మనోహర్, ఆలేటి వేణుగోపాల్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఐలయ్య మాట్లాడుతూ తమపై నమ్మకముంచి బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు బాధ్యతలు అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలోని ప్రతి గ్రామంలో బిజెపి పార్టీని బలోపేతం చేసి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. పార్టీలోని సీనియర్, జూనియర్ నాయకులను అందరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## పట్టణ బిజేవైఎం అధ్యక్షుడిగా రూషబ్



పట్టణ బిజేవైఎం అధ్యక్షులు రూషబ్‌ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

**జహీరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:**
జహీరాబాద్ పట్టణ బిజేవైఎం అధ్యక్షులుగా రూషబ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుల సమక్షం లో రూషబ్‌ను అధ్యక్షులుగా ఎన్నుకున్నామని బిజేవైఎం అసెంబ్లి కన్వీనర్ నరేష్ పాటిల్, సోమా అనిల్‌లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఇంచార్జి అరుణ కౌలాస్, ప్రధాన కార్యదర్శి పాలిమ్ కార్ సంతోష్, అప్పం శ్రవణ్, అర్చన సారద, నీలేష్ పాల్గొన్నారు.

## దైవ భక్తి చాటుకున్న చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

**గుమ్మడిదల, మార్చి23 ప్రభాతవార్త:**
మరోసారి దైవ భక్తి చాటుకున్న జిల్లా సీనియర్ బీఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి. గుమ్మడిదల గ్రామ శివారు బొంతపల్లి గ్రామ మల్లన్న స్వామి జారత మహోత్సవాలకు సీజీఆర్ ట్రస్టు అధినేత చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి తన వంతు విరాళంగా 30 వేల రూపాయలను ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఆ మల్లన్న స్వామి కృపతో ప్రజలందరూ ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఇలా మరోసారి దైవ భక్తి చాటుకున్నారు. ఈ కార్యక్రమ లో ఆలయ నిర్వాహకులు, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పనులను పరిశీలించిన డీఆర్‌డీవో శ్రీనివాస్‌రావు



ఉపాధి హామీ కూలీలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఆర్‌డీవో శ్రీనివాస్‌రావు

**కొల్చారం, మార్చి23 ప్రభాతవార్త:**
జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సిహెచ్. శ్రీనివాసరావు శనివారం కొల్చారం మండలంలోని అప్పాజిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో గల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న ఫార్మేషన్ రోడ్డు, కూలీలు పని చేస్తున్న విధానం, చేయవలసిన పని వేళలు, కొలతల ప్రకారం పరిమాణం, సగటు వేతనం గురించి అవగాహన, ఓటరు ప్రతిష్ట చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ డీఆర్‌డీవో సీహెచ్. శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో లక్ష్మీనర్సింలు, ఏపీవో మహిపాల్‌రెడ్డి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి విఠల్, పంచాయితీ కార్యదర్శి ఫణీంద్ర, ఫీల్ల్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

### రేణుక ఎల్లమ్మ తల్లి కృపకటాక్షాలతో అందరూ బాగుండాలి

**-వాల్దాస్ రాధ మల్లేష్‌గౌడ్**



మాట్లాడుతున్న వాల్దాస్ రాధ మల్లేష్‌గౌడ్

**కొల్చారం, మార్చి23 ప్రభాతవార్త:**
రేణుక ఎల్లమ్మ తల్లి కృపకటాక్షాలతో అందరూ ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో, పాడి పంటలు సుభిక్షంగా పండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని బీజేపీ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు వాల్దాస్ రాధ మల్లేష్‌గౌడ్ అన్నారు. శనివారం కొల్చారం మండలం అప్పాజిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి వాల్దాస్ రాధ మల్లేష్‌గౌడ్ తనవంతు సహాయంగా పంపుసెట్, మోటారును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ కొల్చారం మండల అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, రవిగౌడ్, యాదాగౌడ్, నర్సాగౌడ్, చంద్రాగౌడ్, ప్రవీణ్‌గౌడ్, గ్రామ గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మెదక్‌లో భగత్‌సింగ్‌కు నివాళులు



షాహిద్ భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి23 ప్రభాతవార్త:**
జర్నలిస్టుల డిమాండ్లను కేంద్రం పరిష్కరించాలి టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు శంకర్‌దయాల్ చారి డిమాండ్ చేశారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియర్ (ఐజేయూ) పిలుపు మేరకు షాహిద్ భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా శనివారం మెదక్ పోస్ట్ ఆఫీస్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన అంశాలపై జర్నలిస్ట్ డిమాండ్ దేగా పాటించాలని నిర్ణయించిందన్నారు. ప్రెస్ కమీషన్ చివరి నివేదిక 1982లో వెలవడిందని, గత నాలుగు దశాబ్దాలుగా దేశంలో ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా రాకతో మీడియా దృష్టాంతంలో పెనుమార్పు వవచ్చిందన్నారు. మీడియా సమస్యలను పరిష్కరించడానికి కొత్త మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టులు, మీడియా సంస్థల భద్రత కోసం, ఆ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి జర్నలిస్టులకు స్వేచ్ఛ చాలా ముఖ్యమైందన్నారు. ఆ స్వేచ్ఛ అంతకంతకూ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల భద్రత, రక్షణ, మీడియా స్వేచ్ఛ కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల కోసం వేజ్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. 2007 సంవత్సరంలో మజితియా వేజ్ బోర్డు ఏర్పాలు చేయబందని, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులకు వేతనాలు రెండుసార్లు సవరించబడ్డాయని, అయితే వార్తా పత్రిక ఉద్యోగులు ఎక్కువగా పొడిగా మిగిలిపోయారన్నారు. ఈ సమస్యలు చాలా ముఖ్యమైనవన్నారు.

**వినతిపత్రాలు అందజేత..**
అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలతో పాటు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు కూడా మా డిమాండ్‌లకు మద్దతు ఇవ్వాలని కోరుతూ బీజేపీ అధ్యక్షులు నాయిని ప్రసాద్, కాంగ్రెస్ అధ్యక్షులు గూడురి ఆంజనేయులుగౌడ్‌లకు వినతిపత్రాలు అందజేశారు. రాబోయే ఎన్నికల్లో మీ అజెండాలో వాటిని చేర్చవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర దాడుల వ్యతిరేక కమిటీ సభ్యులు మిన్‌పూర్ శ్రీనివాస్, ఐజేయూ మాజీ సభ్యులు కంది శ్రీనివాస్‌రెడ్డి, ఫారూక్ హుస్సేన్, జిల్లా నాయకులు సుమన్, ఫషియోద్దీన్, మురళీధర్, చింతల రమేష్, సిద్ధేశం, రామన్న, గిరి, సుధాకర్, శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్, చంద్రశేఖర్, వసీం తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ పేరు చెప్పుకొని రైతులకు అన్యాయం చేస్తే ఊరుకోం

**-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి**



కొత్తపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**రాయపోల్, మార్చి23 ప్రభాతవార్త**
మేడిగడ్డ పేరుతో ప్రభుత్వం సాకులు చెప్పి రైతులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్తప్రభాకర్‌రెడ్డిహెచ్చరించారు. శనివారం ఆయన రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి, లింగారెడ్డిపల్లి, పెద్ద అరెపల్లి గ్రామాల్లో పర్యటించి ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు. ఆనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..దుబ్బాకనియోజకవర్గంలో భూగర్భ జలాలు అడుగంటి పోయి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని, మల్లన్నసాగర్, కొండ పోచమ్మ సాగర్‌ల ద్వారా నీటిని విడుదల చేసి పంట పొలాలను రక్షించాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అడిగిన వెంటనే అప్పట్లో మంత్రి హరీష్‌రావు నీటినివిడుదల చేయించే వారని గుర్తు చేశారు. ఇప్పుడు పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాజీ కలెక్టర్, ప్రస్తుత ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డిని ఎంపిక చేయడం హర్షనీయమనిపేర్కొన్నారు. తనను ఆదరించినట్లుగానే వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఉన్నత విద్యావంతుడు ఎంపీగా గెలిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారని పేర్కొన్నారు, దుబ్బాక నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీనిఅందజేసేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు, ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, ఇప్ప దయాకర్, సత్యనారాయణ, మల్లారెడ్డి, నర్సింలు, జాఫర్, దయాకర్‌రెడ్డి, యాదవరెడ్డి, రాంరెడ్డి, గణేష్, మధు, అంజిరెడ్డి, మురళి తదితరులు ఉన్నారు

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేస్తామనడం అభినందనీయం



నర్సాపూర్‌లో రైతుల సమావేవంలో పాల్గొన్న జిల్లా రైతురక్షణ సమితీ నాయకులు తదితరులు

**నర్సాపూర్ ,మార్చి 23.ప్రభాతవార్త:**
పంటనష్టపోయిన రైతులకు ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందజేస్తామనడం అబినందనీయమని రైతు రక్షణ సమితీ జిల్లా అధ్యక్షులు పత్రాల యాదాగౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమ్మొల్ల మైసయ్యయాదవ్ లు అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని రైతు వేదికలో జిల్లా రైతు రక్షణ సమితీ అధ్వర్యంలో రైతు ల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఈ సమావేశం లో పాల్గొన్న రైతు రక్షణ సమితీ జిల్లా అధ్యక్షులు పత్రాల యాదాగౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమ్మొల్ల మైసయ్యయాదవ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా ఇటీవల కురిసిన అకాల వర్షం వడగండ్ల వర్షం కారణంగా రైతుల పంటలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంటనష్ట పోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం ప్రతి రైతుకు ఎకరానికి 10 వేల చొప్పున నష్ట పరిహారం అందింపస్తామని ప్రకటించడం అబినందనీయమని అన్నారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిదంగా బోర్‌లలో నీళ్ళు లేకపోగా పంటలు ఎండిపోయిన రైతులకు కూడ ఈ నష్ట పరిహారాన్నిఅందించాలని, అదేవిదంగా ప్రభుత్వం రైతులకు పంటల భీమా వర్తింప జేయాలని, రైతు రుణమాఫీ, రైతుబంధు సైతం త్వరగా రైతులకు అందేలా చూడాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీశైలంయాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పూజలు చేస్తానని నమ్మించి మహిళ హత్య

**-గొలుసు దొంగతనం చేసిన దొంగ స్వామీజీ అరెస్టు**



నిందితుడిని చూపుతూ వివరాలు వెల్లడిస్తున్న సీఐ సుధీర్‌కుమార్

**గుమ్మడిదల, మార్చి23 ప్రభాతవార్త:**
పూజలు చేస్తా అని నమ్మించి మహిళను హత్య చేసి గొలుసు దొంగతనం చేసిన దొంగ స్వామీజీని గుమ్మడిదల పోలీసులు అరెస్టు చేశారు. జిన్నారం సీఐ వి. సుదీర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తత్తరి నర్సింగ్‌రామ్ అలియాస్ నర్సింగ్‌రావు, శివ, వయస్సు 39 సంవత్సరాలు, వృత్తి ఆలయాల వద్ద బొట్టుపెట్టుట, గ్రామం వెంకిర్యాల, బీబీనగర్ మండలం, యాదానరది భువనగిరి జిల్లా. గత ఫిబ్రవరి 13వ తేదీన ఉదయం మృతురాలు బూచ్చమ్మ (60) వీరన్న గూడెంకు నిందితుడు శివ నీకు పూజలు చేస్తానని నమ్మించి ఆమెను సికింద్రాబాద్ తీసుకెళ్లి పూజకు అవసరమైన సామాన్లు కొనుగోలు చేసి అక్కడ నుండి ఆమెను ఘట్‌కేసర్ పరిధిలోని మాదారం గ్రామ శివారులోకి నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి గుమ్మడికాయ, నిర్మకాయలు, పసుపు కుంకుమలు వేసి పూజలు చేస్తూ ఆమె మెడలో బంగారు గొలుసు తీయమని అనగా ఆమె తీయకపోయేసరికి ఆమె మెడలో నుండి బలవంతంగా తీస్తున్న క్రమంలో ఆమె అడ్డగించడంతో ఆమెను క్రింద పడవేసి బండరాయితో తలపై బలంగా కొట్టాడు. చనిపోయిందని నిర్ధారించుకున్న తరువాత ఆమె మెడలో బంగారు గొలుసు తీసుకొని పారిపోయాడు. నిందితుడు శివ ఇంతకు ముందు కూడా దొంగ స్వామీజీ అవతారం ఎత్తి పలువురిని మోసం చేశాడు. ఇతని మీద, హన్మకొండ, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కూడా కేసులు ఉన్నాయి. ఈ నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐపీ మహేశ్వర్‌రెడ్డి, ఏఎస్ఐ పర్వేజ్, హెచ్‌సీ వెంకటేశం, పీసీలు సికిందర్, కిషోర్‌లను అభినందించారు. ప్రజలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాల న్నారు. నకిలీ పూజారులు, దొంగ స్వామీజీలను నమ్మవద్దన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల అనుమానం వేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## రామాయంపేట ఆర్టీసీ బస్టాండ్ చోరీ కేసులో నిందితురాలు అరెస్టు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి

**-ప్రయాణాలలో విలువైన ఆభరణాలు ధరించొద్దు...**


**-తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి**



**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 23, ప్రభాతవార్త ః**
ఈనెల 13న రామాయంపేట బస్టాండ్‌లో జరిగిన బంగారం చోరీకేసులో నిందితురాలిని శనివారం నాడు స్థానిక పోలీసులు అరెస్టుచేశారు. ఈ సందర్భంగా తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈనెల 13న నిజామాబాద్ పట్టణానికి చెందిన గంగోని గౌతమి వారి కుటుంబసభ్యులతో కలిసి హైదరాబాద్‌నుండి నిజామాబాద్ వెళ్తున్న క్రమంలో తన 10 తులాల బంగారు ఆభరణాలు తనబ్యాగులో పెట్టుకొని, కొంపల్లితో నిజామాబాద్‌కు డైరెక్టుగా బస్ సమయానికి రాకపోవడంతో రామాయంపేట వరకు వచ్చారు. అనంతరం రామాయంపేట లో సుమారు 7.30 గంటలకు బస్సుఎక్కి నిజామాబాద్ బస్‌లో వెళ్తూ హైవేపైకి వెళ్లగానే గౌతమి తన బ్యాగును చెక్‌చేసుకోగా బ్యాగులో ఉంచినటువంటి మూడున్నర తులాల బంగారు తీగ, మూడున్నర తులాల బంగారం నెక్లెస్, ఒక్కటిన్నర తులాల బంగారు కమ్మలు, ఒకటిన్నర తులాల బంగారు కమ్మలబుట్టాలు మొత్తంగా 10 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. వెంటనే గౌతమి రామాయంపేట పిఎస్‌నందు ఫిర్యాదు చేయంగా స్థానిక సీఐ వెంకటేష్ కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. ఈక్రమంలో శుక్రవారం నాడు పట్టణ పరిధిలోని ఆధ్య హోటల్ ముందు వెహికల్స్ చెక్ చేస్తుండగా ఒక మహిళ అప్పుడే హైదరాబాద్ వైపు నుండి వచ్చిన బస్‌దిగి రామాయంపేట వైపు నడుచుకుంటూ వస్తుండగా, ఆమె అనుమానాస్పదంగా ఉండగా ఆమెను సీఐ, ఎస్ఐలు విచారించగా తన పేరు ఠాకూర్ శారద, భర్త అజయ్‌సింగ్, వయసు 50 సంవత్సరాలు, హైదరాబాద్‌లోని బొల్లారం అని తెలిపిందన్నారు. దొంగతనాలు చేయడానికి అన్ని బస్టాండ్‌లో తిరుగుతూ, బస్సు ఎక్కుతున్న వారి పర్స్‌లు, బంగారు ఆభరణాలు దొంగతనం చేస్తానని ఒప్పుకున్నట్లు తెలిపారు. ఆమెపై ఇప్పటికే హైదరాబాద్‌లోని గోపాలపురం, మహంకాళి మార్కెట్, బేగంపేట్ పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదు అయి, జైలుకు కూడా వెళ్లివచ్చిందన్నారు. రామాయంపేటలో కూడా 13న బస్సు ఎక్కుతున్న గౌతమి బ్యాగును కూడా దొంగిలించి బొల్లారంలోని తన ఇంటికి వెళ్లి, తిరిగి శుక్రవారం నాడు కూడా రామాయంపేట బస్టాండ్‌లో దొంగతనం చేయడానికి వస్తుండగా పోలీసులకు దొరికిపోయిందన్నారు. ఇట్టి కేసు చేదనలో చాకచక్యంగా వ్యవహరించి, కేసును చేదించిన సీఐ వెంకటేష్, ఎస్ఐ రంజిత్, హెడ్ కానిస్టేబుల్ వీరన్న, కానిస్టేబుల్ నాగభూషణం, సాజిద్, శ్రీను, మౌనిక, నోమలత, హోంగార్డ్ లావణ్యలను డిఎస్పీ అభినందించారు.

## భగత్‌సింగ్ భావజాలాన్ని యువత అందిపుచ్చుకోవాలి


**-సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**



భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, మార్చి 23 (ప్రభాతవార్త):**
భారతీయ విప్లవ వీరుడు భగత్‌సింగ్ భావజాలాన్ని యువత అందిపుచ్చుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో విప్లవ వీరుడు భగత్‌సింగ్ 93వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన విప్లవ వీరుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. 23 ఏళ్ళకే ఉరి కొయ్యను ముద్దాడిన ఉద్యమ వీరుడు అన్నారు. నేటి తరం యువత భగత్‌సింగ్ అడుగుజాడల్లో నడిచి దేశ భద్రతకు పాటుపడాలన్నారు. కొంత మంది మతం పేరుతో భారతదేశ చరిత్రను చెరిపివేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మంజుల మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు భానుప్రకాష్ రావు, సుధాకర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, పిఎసిఎస డైరెక్టర్ భూమయ్య, వివిధ పార్టీల నాయకులు దయానందరెడ్డి, నర్సింహ్మారెడ్డి, బిక్షపతి, శ్రీనివాస్‌రెడ్డి, ఐలయ్య, వెంకట్, రాజు, శ్రీరాంరెడ్డి, లింగం, రామకృష్ణారెడ్డి, అంజిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎన్నికల సిబ్బంది

**రామాయంపేట, మార్చి 23, ప్రభాతవార్త ః**
కొద్దిరోజుల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రామాయంపేట జాతీయ రహదారిపై అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. రామాయంపేట మండల పరిధిలోని జాతీయ రహదారిపై దామరచెరువు చెక్‌పోస్టును ఎన్నికల అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ ప్రతిరోజు వాహనాలు తనిఖీ చేస్తున్నారు. 7వ హైవేపైన వెల్లే వెహికల్స్‌ను చెక్‌చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా కొన్ని ప్రైవేటు బస్సులను కూడా తనిఖీ చేయడం జరిగింది. జిల్లా ఎలక్షన్ అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని వెహికల్స్‌ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందనీ అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా ఇంతవరకు ఎలాంటి నగదు పట్టుబడలేదనానరు. ఈ తనిఖీల్లో స్టాటిక్ సర్వేలెన్సు టీం హెడ్ ఎన్ బిక్షపతి మరియు వీడియో గ్రాఫర్ బాలరాజు, పోలీస్ సిబ్బంది రవీందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగద్గురు రేణుక చార్యుల జయంతి



ఝరాసంగంలో జగద్గురు రేణుక చార్యుల జయంతిని జరుపుకుంటున్న జంగములు

**ఝరాసంగం, మార్చి 23, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన ఝరాసంగంలో జగద్గురు రేణుక చార్యుల జయంతిని జంగమ స్వాములు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని జంగమ వాడలోని రేణుక చారుల విగ్రహానికి పంచామృత అభిషేకం, అలంకరణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జయంతి కార్యక్రమాలకు చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. విగ్రహాన్ని, పరిసరాలను విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు.

### ఘనంగా ప్రారంభమైన శ్రీ మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు



మల్లన్న స్వామి జాతర ఉత్సవాల దృశ్యం

**గుమ్మడిదల, మార్చి23 ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి గ్రామ శివారులో గల మల్లన్న స్వామి దేవాలయంలో శనివారం అట్టహాసంగా జాతర ఉత్సవాలను ప్రారంభించారు. మల్లన్న స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా గంగ ఒడ్డుకు తీసుకెళ్లి గంగ పూజలు నిర్వహించారు. శరణు.. శరణు మాయమ్మ రాణి.. శాంభావి రాణి.. కరుణ జూడు మమ్ము కన్నా తల్లి గంగా భవాని అంటూ పూజారులు ఉత్సవ విగ్రహాలను పూజించి గంగ స్నాం చేయించి ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు ఒగ్గు శ్రీశైలం కళాబృందం, దేవాలయ కమిటీ సభ్యులు వి.ఎం. ఎల్లయ్య, మద్దంగుల ఎల్లయ్య, సోలక్‌పల్లి రాములు, సుభాష్, శ్రీశైలం, భాస్కర్, శ్రవణ్‌కుమార్, మహేష్, నరసింహ, లక్ష్మీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభకు పురస్కారం



అంగన్‌వాడీ టిచర్ నాగరాణికి బహుమతిని,ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, మార్చి 23, ప్రభాతవార్త:**
ఉత్తమ ప్రతిభ కనబర్చిన అంగన్‌వాడీ టిచర్లకు ప్రశంసా పత్రాలను అందించారు. అంగన్‌వాడీ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా అంగన్‌వాడీ టిచర్లకు బహుమతులను, ప్రశంసా పత్రాలను అందించారు. రామాయంపేట పట్టణంలో జరిగిన ఐసిడిఎస్ కార్యక్రమంలో చిన్నశంకరంపేట, రుద్రారం, జంగరాయి టిచర్లు నాగరాణి, సలీమా, ఇందిరాలు ఉత్తమ అంగన్‌వాడీలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారికి ఐసిడీఎస్ డైరెక్టర్ బ్రహ్మాజి, సీడీపీవో స్వరూపా రాణి, పర్యవేక్షకురాలు శివకుమారిలు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలి

**-అంగన్‌వాడి టీచర్ పాపారాణి**

**నర్సాపూర్ ,మార్చి 23.ప్రభాతవార్త:**
గర్భిణీలు ప్రతి రోజు తప్పనిసరిగా పోష్టికాహారం తీసుకోవాలని ఆవంచ అంగన్‌వాడి టీచర్ పాపారాణి అన్నారు. శనివారం ఆవంచ లోని అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణీ, బాలింతల కు పోషణ్ పక్వాడ కార్యక్రమంలో బాగంగా పోషకాహారం పై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలు, బాలింతల చేత ప్రతి రోజు తప్పని సరిగా పోష్టికాహారం తీసుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల, ఆశా వర్కర్ వెంకటలక్ష్మి, గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నుండి దేశాన్ని కాపాడుకుందాం

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు**



నర్సాపూర్‌లో మహనీయుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు తదితరులు

**నర్సాపూర్ ,మార్చి 23 .ప్రభాతవార్త:**
దేశం కోసం ఆనాడు బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించి మహనుబావులు భగత్‌సింగ్ రాజ్‌గురు. సుఖ్‌దేవ్ ప్రాణాలు అర్పించారు. ఎంతో మంది పోరాడి సాధించుకున్నస్వాతంత్ర్యం నేడు మతోన్మాది బిజెపి చేతిలో మగ్గిపోతుందని మెదక్ జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. శనివారం నర్సాపూర్ కేంద్రంలో మహనీయుల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని దేశాన్ని ఖూని చేస్తు మతోన్మాది విదానాలు అవలంబిస్తు ప్రజల్లో చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. ఆనాడు దేశం కోసంపోరాటం చేసిన వారిలో కుల మతాలకు సంబదం లేకుండా ఉన్నారని అన్నారు. ఈ మేరకు మోడి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కులం మతం ప్రాంతం, జాతి అంటు అనేక హెచ్చుతగ్గులు చూపిస్తు ప్రజల్లోఐక్యత దెబ్బతీస్తుందని అన్నారు. దేశ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం ఏవిదంగా బ్రిటీషన ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాట పాఠాలు నెమరు వేసుకొని నేడు బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం ప్రతి ఒక్కరు నడుము బిగించాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో వివిద ప్రజా సంఘాల నాయకులు దాడిగె నరేశ్, తలారి శ్రీకాంత్, నరేశ్, కుమార్, మహిపాల్, రాజిరెడ్డి, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగుకు చేరిన కొవలెంట్ ప్రమాద మృతుల సంఖ్య

**హత్నూర మార్చి 23,ప్రభాతవార్త:** హత్నూర మండలం గుండ్లమాచునూర్ గ్రామం పరిధిలోని కొవాలెంట్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. ఈనెల మొదటి వారంలో జరిగిన ప్రమాదంలో నలుగురు కార్మీకులకు తీవ్రగాయాలు కాగా ముగ్గురు మృతి చెందారు. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన స్వాధీన్‌రాజ్‌మల్(53) చికిత్స పోందుతూ శుక్రవారం మృతి చెందాడని హత్నూర ఎస్.ఐ.సుభాష్ తెలిపారు. మృతి చెందిన నలుగురిలో ముగ్గురి జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా, ఒకరు హత్నూర గ్రామానికి చెందిన వారు ఉన్నారు. కార్మీకుల విధి నిర్వహణలో యాజమాన్యం సరైన బద్రత చర్యలు తీసుకోకపోవడంవల్లనే ప్రమాదానికి అస్కారం ఏర్పాడిందని మృతుని కుటుంభీకులు ఆరోపించడంతో పాటు రోడ్డుపై ధర్నాచేసిన విషయం తెలిసిందే. కొవలెంట్ ప్రమాదానికి బాద్యులైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, మృతు కుటుంభాలకు నష్టపరిహారం ఇవ్వాలని బిఆర్ఎస్ నాయకులు శనివారం జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సత్యగామ గ్రామస్థులు

**నారాయణఖేడ్, మార్చి 23 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మండల పరిధిలోని సత్యగామ గ్రామానికి చెందిన 60 కుటుంబాల వారు ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి తాము బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, శంకర్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డి, యాదవరావు, రాములు, గోపాల్‌రెడ్డి, విఠల్, ప్రభు, శ్రీనివాస్‌రెడ్డి, లింగమయ్య, రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 26న ఖేడ్‌లో దివ్యాంగులకు బస్సుపాస్ మేళా

**నారాయణఖేడ్, మార్చి 23 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంలోని మంగల్‌పేట్ బస్టాండ్‌లో ఈనెల 26వ తేది మంగళవారం దివ్యాంగుల కొరకు బస్సు పాస్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ మల్లేశయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మల్లేశయ్య మాట్లాడుతూ దివ్యాంగుల కొరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంగల్‌పేట బస్టాండ్ కౌంటర్‌లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బస్సు పాస్ మేళా కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా సదరం సర్టిఫికెట్ , ఆధార్ కార్డు జీరాక్స్, ఒక ఫోటో తీసుకుని రావాలని సూచించారు. ఒక వేళ అందుబాటులో లేని వారు అందుబాటులోఉన్న వారితో కూడా పంపించగలరని ఆయన కోరారు. మిగతా వివరాలకు సెల్ 9441071134, 9866762123లకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సెల్ ఇంఛార్జి పాండు పాల్గొన్నారు.

## హోలీ పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి

### -సిఐ రేణుక

**అల్లాదుర్గం, మార్చి 23, ప్రభాతవార్త:** అల్లాదుర్గం పోలీసు సర్కిల్ పరిధిలోని అల్లాదుర్గం, పెద్ద శంకరంపేట, రేగోడు, టేక్మాల్ మండలాల పరిధిలోని గ్రామాల్లో హోలీ పండగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని సిఐ రేణుక సూచించారు. గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ, ఎలా పడితే అలా తమ ఇష్టాను సారంగా రంగులు చల్లి ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. గుర్తు లేని వారిపై, పనులపై ఇతర ప్రాంతాలకు వెళ్లే వారిపై రంగులు చల్లవద్దన్నారు. రంగులు చల్లుతూ, రంగు బాటిళ్లను చేతుల్లో పట్టుకుని వాహానాలపై ర్యాలీలు తీయవద్దన్నారు. ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషాలు వెదజల్లేలా పండుగను జరుపుకోవాలని సిఐ రేణుక సూచించారు.

## ఎంపి బిబి పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరిన శివశంకర్



బిజెపిలో చేరిన జర్నలిస్ట్ శివశంకర్‌కు కండువా కప్పుతున్న బిజెపి ఎంపి అభ్యర్థి బిబి పాటిల్

**మనూర్, మార్చి 23, ప్రభాతవార్త:** మండలంలోని మైకోడ్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ శివశంకర్ భారతీయ జనతా పార్టీ జహీరాబాద్ ఎంపి అభ్యర్థి బిబి పాటిల్ సమక్షంలో శనివారం బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన శివశంకర్‌ను ఎంపి బిబి పాటిల్ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎంపి బిబి పాటిల్ మాట్లాడుతూ జర్నలిస్టుగా శివశంకర్ కరోనా సమయంలో అందించిన సేవలను కొనియాడారు. త్వరలోనే తన అనుచరులు సైతం పార్టీలో చేరనున్నారన్నారు. బిబి పాటిల్‌ను మూడవ మారు పార్లమెంట్ తలుపులు తట్టేలా తమ వంతు చేయుత అందిస్తామన్నారు.

## వికలాంగుడికి సాయిచరణ్ గౌడ్ చేయూత



వికలాంగుడికి కృత్రిమ కాలును పెట్టిస్తున్న సాయి చరణ్‌గౌడ్

**రామచంద్రాపురం, మార్చి 23, ప్రభాతవార్త:** మండలంలోని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల తండాకు చెందిన వికలాంగుడికి మున్సిపల్ వైస్ చైర్మన్ బాలగౌని రాములు గౌడ్ కుమారుడు, యువ నాయకులు బాలగౌని సాయిచరణ్ గౌడ్ తన స్వంత ఖర్చులతో కృత్రిమ కాలు చేయించి అందించారు. పేద వికలాంగుడు కాలు లేక పడుతున్న అవస్థలను గుర్తించి తన వంతు సహకారం చేశానన్నారు. పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడు సిద్దంగా ఉంటానని సాయిచరణ్ గౌడ్ పేర్కొన్నారు.

## కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న కురుమ సంఘం నాయకులు

**చేర్యాల, మార్చి 23, ప్రభాతవార్త** కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని చేర్యాల కురుమ సంఘం డివిజన్ అధ్యక్షులు బొట్టు శంకర్, ప్రధాన కార్యదర్శి అందె నానిలు రాష్ట్ర ప్రభుత్వాని న్ని కోరారు. కురుమ సంఘం రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు శనివారం పట్టణ కేంద్రంలోని కురుమ కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ 16శాతం ఉన్న కురుమలకు ప్రత్యేక స్థానం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో సూర్ణ శ్రీశైలం, అందె అశోక్, జంగిలి యాదగిరి, మీస సత్యనారాయణ, అందె బీరయ్య, చిగుళ్ళ కొమురయ్య, కామల్ల అనిల్, ఒగ్గు రాజు, జయరాములు తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులను మోసం చేసిన ఘనత వెంకట్రామ్‌రెడ్డికే దక్కుతుంది

### -అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాసిన పాపం పోదు
### -బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు



విలేకరులతో మాట్లాడుతున్న బిజెపి నాయకులు రఘునందన్‌రావు

**సిద్ధిపేట రూరల్, మార్చి 23, ప్రభాతవార్త :** సిద్ధిపేట జిల్లా కలెక్టర్‌గా పని చేసినంత కాలం ప్రస్తుత మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి ప్రాజెక్టుల పేరుతో వేలాది మంది అమాయక రైతుల నుంచి భూములు బలవంతంగా లాక్కొని భూ నిర్వాసితులను చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు మండిపడ్డారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని శివానుభవమండపంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరవీరుల స్థూపం వద్ద వెంక్రటామ్‌రెడ్డి ముక్కునేలకు రాసిన పాపం పోదన్నారు. జిల్లాలో బిఆర్ఎస్‌కు అభ్యర్థి దొరకకపోవడంతోనే ఇతర జిల్లాకు చెందిన వ్యక్తికి పార్లమెంట్ టికెట్ కేటాయించారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్‌కు వెన్నంటి నడిచిన నాయకులు, ఉద్యమకారులు జిల్లాకు చెందిన వారు ఎవరు లేరా అని ప్రశ్నించారు. గత 20 యేండ్ల నుంచి పక్క జిల్లాకు చెందిన తన్నీరు హరీష్‌రావునే సిద్దిపేట ప్రజలు భరిస్తున్నారని మళ్లి ఇతర జిల్లాకు చెందిన వ్యక్తికి మెదక్ పార్లమెంట్ టికెట్ కేటాయించారని తెలిపారు. డబ్బుల కోసమే వెంకట్రామ్‌రెడ్డికి టికెట్ కేటాయించారని ఆరోపించారు. విశ్రాంత అవినీతి అధికారి అవినీతిని ప్రజలకు వివరిస్తామన్నారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు కర్రు కాల్చి వాతపెట్టిన గుణపాఠం రావడం లేదన్నారు. సిద్దిపేట జిల్లాలో కలెక్టర్‌గా పని చేసినంత కాలం ఎవరికి న్యాయం చేశావో చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి, నాయకులు వంగ రామచంద్రారెడ్డి, విభీషణ్‌రెడ్డి, నరేష్, తోకల ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## రంగనాయకస్వామి దేవాలయంలో రఘునందన్‌రావు పూజలు

### -రఘునందన్‌రావుకు ఘనస్వాగతం పలికిన బిజెపి నేతలు



రంగనాయకస్వామిని దర్శించుకుంటున్న రఘునందన్‌రావు

**మర్కుక్, మార్చి 23 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలకేంద్రంలోని రంగనాయకస్వామి దేవాలయంలో బిజెపి మెదక్ ఎంపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో రఘునందన్‌రావు జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు మండల బిజెపి నాయకులు రఘునందన్‌రావుకు ఘన స్వాగతం పలుకగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి సన్మానించారు. అనంతరం బిజెపి నాయకులు ఏర్పాటుచేసిన జన్మదిన కేక్‌ను రఘునందన్‌రావు కట్‌చేసి పార్టీ శ్రేణులకు తినిపించగా నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు యెల్లు రాంరెడ్డి, స్థానిక ఎంపిటిసి చైతన్య శంకర్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు రమేష్‌గుప్త, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్‌సింగ్, మండల ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ స్వరూప మల్లేశం, జగదేవ్‌పూర్ మండల అధ్యక్షుడు ఐలయ్య, నాయకులు గర్నెపల్లి కృష్ణమూర్తి, కందుల బాలరాజు, రాచకొండ యాదగిరి, పత్తి మహేష్, డాక్టర్ సత్యనారాయణ, రమేష్, రవి, అంజిరెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కొవలెంట్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి



విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

**సంగారెడ్డి టౌన్, మార్చి 23, ప్రభాతవార్త:** కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ, కార్మికుల ప్రాణాలను బలిగొంటున్న కొవలెంట్ పరిశ్రమపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా బివి శివశంకర్‌రావు మాట్లాడుతూ జిల్లాలోని హత్నూర మండలం గుండ్ల మాచనూర్ గ్రామ శివారులోని కొవలెంట్ పరిశ్రమలో మార్చి 5న బ్లాకన 4లో రియాక్టర్ పేలిన సంఘటనలో నీరుడి వినోద్‌కుమార్ (27), ఝర్కాండ్‌కు చెందిన ఫాదర్‌మారండి (35), లాల్‌బాబ్ తూరీ (37), సాధ్వీన్ రాజమాల్ (45)లు మృతి చెందినట్లు గుర్తు చేశారు. కార్మికులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నా యాజమాన్యానికి కనువిప్పు కల్గడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రియాక్టర్ వద్ద పనిచేసే కార్మికులకు సరైన శిక్షణ ఇవ్వకుండా పనులు చేయిస్తుండటం మూలంగానే తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కార్మికులకు క్వాలిటీ పరీక్షలు నిర్వహించి క్వాలీఫై అయిన కార్మికులచే పనులు చేయించుకోవాల్సి ఉన్నా యాజమాన్యం అవేమి చేయడం లేదని విచారం వ్యక్తం చేశారు. కర్మాగారంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఎంప్లాయి కాంఎన్‌సేక్షన్ యాక్టు ప్రకారం వారికి రావాల్సిన ఎంప్లాయి కంపెన్‌సేషన్, ఎక్స్ గ్రేషియా, పెన్షన్, గ్రాజువిటీ, ఇఎస్ఐ పెన్షన్, యాక్సిడెంట్ బెనిఫిట్, విడిఎ, లీగల్ హెర్ భార్యకు అన్ మ్యారీడ్ పిల్లలకు, వారి తల్లిదండ్రులకు సెక్యూరిటీ ఇచ్చే విధంగా చేసి భార్యకు పర్మనెంట్ ఉద్యోగం ఇప్పించి న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందించినట్లు బివి శివ శంకర్ రావు పేర్కొన్నారు.

## నేడు హద్నూర్‌కు పాదయాత్ర పల్లకి సేవ

### -రాత్రికి దత్తగిరి ఆశ్రమంలో బస



రాయికోడ్ నుంచి హద్నూర్‌కు చేరుకుంటున్న పాదయాత్ర పల్లకి సేవ

**న్యాల్‌కల్, మార్చి 23, ప్రభాతవార్త:** శ్రీ దత్తగిరి మహారాజ్ (పెద్దప్ప గారు) 45వ వార్షిక అమరతిథిని పురస్కరించుకుని మనూర్ మండలంలోని బెల్లాపూర్ దత్తగిరి ఆశ్రమం నుంచి ఝరాసంగం మండలం బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమానికి 26వ తేదీన చేరుకునేలా పాదయాత్ర పల్లకి సేవ ఆరంభం అయింది. ఈ నెల 20న బుధవారం రాత్రికి పెద్దప్ప జన్మస్థలం బెల్లాపూర్‌లోని ఆశ్రమంలో రాత్రికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి 21న ఉదయం గ్రామం నుంచి పాదయాత్రను ప్రారంభించడం గత 44 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా గురువారం ప్రత్యేక పూజలతో, దిగంబర దిగంబరా శ్రీపాద వల్లభ దిగంబరా అంటూ భక్తులు నామస్మరణ చేస్తూ పాదయాత్రను ప్రారంభించారు. గురువారం బెల్లాపూర్ నుంచి ప్రారంభం అయిన పాదయాత్ర పల్లకి సేవ మనూర్, పిప్రి గ్రామాల మీదుగా నియోజకవర్గ కేంద్రం అయిన నారాయణఖేడ్ మీదుగా అంత్వార్, రుద్రారం, పైడిపల్లి, పోచారం, ఉసిరికెపల్లి, రాయిపల్లి, సిరూర్, మహబత్‌పూర్, రాయికోడ్ చౌరస్తా, శంశోద్దీన్‌పూర్ మీదుగా 24న న్యాల్‌కల్ మండలంలోని మిర్జాపూర్(ఎన్) గ్రామంలోని దత్తగిరి ఆశ్రమంలో పూజలు నిర్వహించి ముంగి గ్రామ శివారులోని ఆదిలక్ష్మి ఆశ్రమంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి రుక్మాపూర్ మీదుగా మండలంలోని హద్నూర్ గ్రామానికి పాదయాత్ర చేరుకుంటుందని దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు 108 వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు), శ్రీ మహంత్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్‌లు తెలిపారు. హద్నూర్‌లో రాత్రికి ప్రవచనాలు, పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## మండల బిజెపి నూతన కమిటీల నియామకం



మండల నూతన కమిటీ

**కొమురవెల్లి, మార్చి 23, ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నుంచి బిజెపి అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని జనగామ అసెంబ్లీ కో-కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల నూతన అధ్యక్షులు బూర్గోజు నాగరాజు అధ్యక్షతన జరిగిన మండల ముఖ్య నాయకుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.

### నూతన కమిటీల నియామకం

మండల బిజెపి ఉపాధ్యక్షులుగా బ్రాహ్మణపల్లి బాబు గురువన్నపేట, ఈగ కనకయ్య తపాసుపల్లి, జనగామ తిరుపతి రసులాబాద్, కార్యదర్శులుగా అక్కనపల్లి సంపత్‌రెడ్డి రాంసాగర్, తలారి నాగరాజు మర్రిముచ్చాలలను నియమించారు. మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా మెరుగు హరికృష్ణ రసులాబాద్, దళిత మోర్చా అధ్యక్షులుగా బచ్చల రాజు ఐనాపూర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా జోగ్రిగల శరమందారెడ్డి కిష్టంపేట, ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా శివరాత్రి నరేందర్, మండల లీగల్ సెల్ మండల కన్వీనర్‌గా మెరుగు శరత్‌బాబు, కో-కన్వీనర్‌గా ఐలి గణేష్, సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా పుట్ట కనకయ్య తపాసుపల్లిలను నియమించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లేశం, బిక్షపతిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మల్లేశంగౌడ్, ఎక్కలదేవి మధు, మద్దికుంట కరుణాకర్, వంగ శివారెడ్డి, సనాది కరుణాకర్, నరిసింహులు, కనకయ్య, బిక్షపతి, పాండు, ముకుందారెడ్డి, రాజు, నారాయణ, శ్రీనివాసచారి, ముకుందారెడ్డి, కనకయ్య పాల్గొన్నారు.

## స్వతంత్ర్య సంగ్రామంలో భగత్‌సింగ్ పాత్ర గణనీయమైనది



భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

**హుస్నాబాద్, మార్చి24, ప్రభాతవార్త** భారతదేశ స్వతంత్ర్యంలో భగత్‌సింగ్ పాత్ర గణనీయమైనదని నవభారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ గంగవేణి రవి, పాఠశాల డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్‌లు అన్నారు. శనివారం భగత్‌సింగ్ 93వ వర్థంతి కార్యక్రమాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి విద్యార్థులతో క్యాండిల్స్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ యుక్త వయస్సులోనే దేశంకోసం ఉరికొయ్యలను ముద్దాడిన మహానుబావుడు భగత్‌సింగ్ అన్నారు. దేశ స్వతంత్ర్యం కోసం బ్రిటీష్ ముష్కరులను తరిమికొట్టి బానిస సంఖ్యల్లను తెంపుకుని స్తతంత్ర్యం సాధించుకుందామని యువతను, విద్యార్థులను ప్రోత్సహించిన ఆదర్శ ప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వినిత్, ఇంచార్జీ జయతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### భగత్‌సింగ్ జయంతి, వర్థంతులు అధికారికంగా నిర్వహించాలి: ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజ్‌కుమార్

భగత్‌సింగ్ జయంతి, వర్థంతి కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన 93వ వర్థంతి కార్యక్రమాన్ని పట్టణంలోని అణభేరి, సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అయిలేని సంజీవరెడ్డి, మంజుల, రేవతి, ప్రశాంత్, అజయ్, రమేష్, ఆనందం, బాలరాజు, మహేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన



అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, మార్చి 23, ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం రిలయన్స్ ఫౌండేషన్ అధికారులు సందర్శించి పాఠశాలల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీచర్లతో మాట్లాడుతూ పాఠశాలలో వసతులు, సౌకర్యాలపై ఆరా తీశారు. కనీస వసతులను కల్పిస్తామని విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులను అందజేస్తామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ పద్మ, మంజుల, శోభ పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో తల్లి బిడ్డలు క్షేమం : సిడిపివో శారద




కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపివో శారద

**చేర్యాల, మార్చి 23, ప్రభాతవార్త** అంగన్‌వాడి కేంద్రాల్లో అందించే పోషకాహారం తీసుకుంటే తల్లి బిడ్డలు క్షేమంగా ఉంటారని సిడిపిఓ శారద తెలిపారు. శనివారం మండలంలోని ఆకునూరు గ్రామ రైతువేదికలో సిడిపివో శారద, సూపర్‌వైజర్ నాగమణిల ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని 28 సెంటర్ల అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు. అనంతరం సిడిపివో మాట్లాడుతూ గర్భిణీగా అయినప్పటి నుండి అందుబాటులో దొరికే ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, పాలు, పండ్లు, గుడ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలని, బిడ్డ పుట్టిన అరగంటలోపే ముర్రుపాలు శిశువుకు పట్టిఇవ్వాలన్నారు. బిడ్డకు ఆరు-ఏడునెలలు నిండగానే తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని ఆలాగే బిడ్డ వయస్సు పెరుగుతున్న కొద్ది ఆహారం మెతాదు పెంచుతూ రెండు సంవత్సరాలు వచ్చే వరకు తల్లి పాలు కచ్చితంగా కొనసాగించాలని గర్భిణీలు, బాలింతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుహాసిని, అంగన్‌వాడీ టీచర్లు టి.ఉమ, కె.శ్యామల, ఎం.మల్లమ్మ, టి.స్వప్న, ప్రణీత, విజయ, కళమ్మ, లలిత, సుజాత ఆశా వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## పుస్తెమెట్టెల అందజేత



పుస్తెమట్టెలు అందిస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, మార్చి 23, ప్రభాతవార్త :** ధర్మాజీపేట గ్రామానికి చెందిన కాజీపురం కృష్ణవేణి వివాహానికి ప్రజాహిత ఫౌండేషన్ చైర్మన్, దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలిసి శనివారం పుస్తెమట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా మామిడి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదల కోసం ఫౌండేషన్ అధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు పల్లె రామస్వామి, సంజీవరెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ గడ్డపై కాషాయం జండా ఎగరేద్దాం

### -అందోల్ అసెంబ్లి బిజెపి కన్వీనర్ చంద్రశేఖర్




బిజెపి మండల స్థాయి బూత్ కమిటీల సమావేశంలో నిర్వహిస్తున్న నాయకులు

**అల్లాదుర్గం, మార్చి 23, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ స్థానంపై కాషాయం జండా ఎగిరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ వంతు చర్యలు తీసుకోవాలని అందోల్ అసెంబ్లి బిజెపి కన్వీనర్ చంద్రశేఖర్, అల్లాదుర్గం మండల పార్టీ అధ్యక్షులు జి యాదగిరి అన్నారు. శనివారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని పార్టీ కార్యాలయంలో మండల స్థాయి బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్, యాదగిరిలు మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి గెలుపూ లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు కాల రాములు, నాయకులు మారువెల్లి సాయిలు గౌడ్, సదానందం గౌడ్, నీలి రమేష్, కంచర బ్రహ్మం, కుమ్మరి మారుతి, యాదగిరి, రవి, కిష్టయ్య, హన్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయంతో పాటు ఇందిరమ్మ ట్రస్ట్ భవనాలు ఏర్పాటు చేయండి

### -మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి

**హుస్నాబాద్, మార్చి23, ప్రభాతవార్త** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఇందిరమ్మ ట్రస్ట్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తితో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు శనివారం హుస్నాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, కౌన్సిలర్ వల్లపు రాజు, పున్న లావణ్య సది, తాజా మాజీ సర్పంచ్‌లు ముత్యాల సంజీవరెడ్డి, బద్దం రాజిరెడ్డి, సీనియర్ నాయకులు వెన్న రాజు, బూరుగు కిష్టస్వామి, బొమ్మగాని హరిబాబు, డాక్టర్ అక్కు శ్రీనివాస్, గొర్ల అయిలేష్ యాదవ్, పెరుమండ్ల నర్సాగౌడ్, మైదంశెట్టి వీరన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి వినతి పత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు